RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 08 శనివారం సంపుటి : 29 సంచిక : 56




అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రత

# కందుల భుజస్కందాలపై ముచ్చటగా మూడు కార్యాలు




- వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం
- మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు
- మెడికల్ కాలేజీ నిర్మాణం కొనసాగింపు

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఐదు సంవత్సరాలుగా కొనసాగుతూ ఉన్న పనులు, పెండింగ్లో ఉన్న పనులు పూర్తి అవుతాయని జనాలు భావిస్తూ వస్తున్నారు. మార్కాపురం ప్రాంత వాసులైతే చిరకాల వాంచగా 2 లో

## వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం



- ఐదు ఏళ్ళ కే పూర్తి కావాల్సిన ప్రాజెక్టు
- 29 ఏళ్ళుగా సాగుతుంది

# కల కాదుగా..!

7 లో

# అంతా సిద్ధం ..!



- సీఎం రాక కోసం ముస్తాబైన సభా ప్రాంగణం
- రాత్రికి రాత్రే బాగైన తారు రోడ్డు
- మహిళలతో ముఖాముఖి
- పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం
- అధికారులతో సమీక్ష



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేటి ఉదయం 10:45 నిమిషాలకు మార్కాపురం చేరుకోనున్నారు. ఉండవల్లి నుండి ఆయన హెలికాప్టర్ ద్వారా మార్కాపురం రానున్నారు. మార్కాపురం లోని తర్లుపాడు రోడ్డు , కొండేపల్లి రోడ్డు వద్ద ఇందు కోసం అధికారులు 3 లో




# అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రత

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 07): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అంతర్జాతీయ మహిళలదినోత్సవాన్ని పురస్కరించు కొని నేడు మార్కాపురం రానున్నారు.ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా,జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్,ఎస్ఎస్జీఆఫీసర్స్ కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు.దీనిలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి హెలికాప్టరు దిగే హెలిప్యాడ్ ప్రాంతాన్ని, అక్కడ జరుగుతున్న భద్రత ఏర్పాట్లు పరిశీలించి మిగిలిన ఏర్పాట్లనువేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సిఎం కాన్వాయ్ కి సంబంధించిన రూట్ ను పరిశీలించారు. హెలిప్యాడ్ ప్రదేశం, సభా వేదిక, కార్యకర్తల సమావేశం ప్రదేశాన్ని మరియు చుట్టూ ఉన్న ప్రాంతాన్ని,మహిళలు లోపలకి వచ్చే,పోయే మార్గాలు,వివిఐపి, విఐపిల వాహనాల పార్కింగ్ స్థలములు వద్ద బందోబస్తు మరియు భద్రత ఏర్పాటులను సమీక్షించి అధికారులకు పలు సూచనలు తెలియచేసినారు. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలు హాజర వుతున్నందువలన గట్టిబందోబస్తు ఏర్పాటు చేయాలని, అధికారులు, ముఖ్య నాయకుల వాహనాలకు మరియు ఇతరుల వాహనాలకు పార్కింగు స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఎస్పీ దామోదర్ ఆదేశించారు. వారి వెంట జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్,అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, ఎస్ఎస్జీ అడిషనల్ ఎస్పీ శ్రీనివాస రావు, ఎస్ఎస్జీ డిఎస్పీ పోతురాజు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాస రావు, కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మార్కాపురం సీఐ సుబ్బారావు, సీఐలు,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా

## కొణిదల నాగబాబు నామినేషన్



(అగ్ని ప్రతినిధి, అమరావతి)

ప్రముఖ సినీ నటుడు పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు ఎమ్మెల్యే కోటా లో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు.

నాగబాబు అభ్యర్థిత్వాన్ని మంత్రి నారా లోకేష్, పల్లా శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు లు బలపరిచారు.నాగబాబు నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్న నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, పల్లాశ్రీనివాసరావు, కొణతాల రామకృష్ణ, విష్ణుకుమార్ రాజు, బొలిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.రిటర్నింగ్ అధికారి వనితా రాణి కి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఆయన ఎన్నిక లాంచనమే అనేది తెలిసిందే.

# కందుల భుజస్కందాలపై ముచ్చటగా మూడు కార్యాలు

మొదటి పేజీ తరువాయి

ఉన్న వెలుగొండ ప్రాజెక్టు ఈ దఫాలోనైనా పూర్తవుతుందా అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి, మార్కాపురం ఎమ్మెల్యేగా గెలుపొందిన కందుల నారాయణరెడ్డి కి ఇది ప్రధానమైన టాస్క్ గా మారింది. సుంకేసుల గొట్టిపాడియ, కాకర్ల గ్యాప్ లతో నిర్మితమైన నల్లమల సాగర్ కు శ్రీశైలం నుండి నీరు తీసుకువచ్చే ఈ ప్రాజెక్టు ప్రకాశం జిల్లాకు అత్యంత ప్రాధాన్యత కలిగినది. 60 టిఎంసి ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు కు 1996 వ సంవత్సరం మార్చి 5 న శంఖుస్థాపన చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు నిర్మాణం నత్తనడకన సాగుతోంది. ఎమ్మెల్యే కందుల చొరవ తీసుకుని, సిఎం చంద్రబాబు ను ఒప్పించి, ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని జనం కోరుతున్నారు.

### మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు...

వెలుగొండ ప్రాజెక్టు తర్వాత పశ్చిమ ప్రకాశంలో అత్యంత ప్రధానమైన ప్రజల ఆకాంక్ష ..జిల్లా ఏర్పాటు. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని ఇక్కడి ప్రజానీకం అప్పట్లో అనేక ఉద్యమాలు చేపట్టింది.



ప్రతిపక్ష నాయకుడిగా, ప్రస్తుత ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కూడా జిల్లా సాధన కోసం ఉద్యమాలు చేపట్టారు.మేము అధికారంలోకి వస్తే జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కందుల నారాయణరెడ్డి, ఇప్పుడు జిల్లా ఏర్పాటు దిశగా ముఖ్యమంత్రిని ఒప్పించాల్సిన పరిస్థితి ఉంది. ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకొని సీఎం చంద్రబాబు నాయుడు కొత్త జిల్లా మార్కాపురం కేంద్రంగా ఇవ్వాలని టిడిపి వర్గాలు కూడా బలంగా కోరుకుంటున్నాయి. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం, అలాగే మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు, ఈ రెండు కందుల నారాయణరెడ్డి ముందున్న ప్రత్యేక సవాళ్లు.ఈ సవాళ్ళను కందుల చాకచక్యంగా,పట్టుదలతో అదిగమించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.




గత ప్రభుత్వం మార్కాపురంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చింది. రాయవరం వద్ద భవన నిర్మాణాలు కూడా చకచక ప్రారంభించి, దాదాపు 70 శాతం వరకు పూర్తి చేసింది. కళాశాల నిర్వహణ కూడా ప్రారంభమైంది. అయితే కూటమి ప్రభుత్వం రాగానే అనూహ్యంగా మెడికల్ కళాశాల నిర్మాణాలు ఆగిపోయాయి. దీంతో క్లాసులు ఎత్తివేశారు. నిర్మాణాలు సాగడం లేదు. మార్కాపురం ప్రాంతంలో మెడికల్ కాలేజీ ఏర్పాటును గర్వంగా చెప్పుకునే ప్రజానీకం, ఇప్పుడు కందుల వైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఆయన తిరిగి కళాశాల నిర్మాణానికి పచ్చ జెండా ఊపేలా ప్రయత్నాలు చేస్తారని బలంగా కోరుకుంటున్నారు. కందుల నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా వచ్చే నాలుగు సంవత్సరాల్లో,ఈ మూడు ప్రధానమైన డిమాండ్లను నెరవేర్చాలని మార్కాపురం ప్రాంత ప్రజానీకం వేనోళ్ళ వేడుకుంటుంది. మరి కందుల, తన మంత్రులను, ముఖ్యమంత్రిని ఎలా ఒప్పిస్తారో ? ఎలా నచ్చ చెప్తారో ?, ఎలా ఈ మూడు పనులను పూర్తి చేస్తారో వేచి చూడాల్సిందే.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# అంతా సిద్ధం ..!

**మొదటి పేజీ తరువాయి**

ప్రత్యేకంగా హెలిపాడ్ నిర్మించారు. అక్కడి నుండి ఆయన కారులో సాయి బాలాజీ స్కూల్ ఎదురుగా నిర్మించిన సభా ప్రాంగణం వద్ద మహిళలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమావేశం కానున్నారు. అనంతరం ఆయన మధ్యాహ్నం పోలేరమ్మ గుడి ఎదురుగా ఉన్న సభా ప్రాంగణంలో పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొంటారు. అలాగే జిల్లా అధికారులతో సమావేశమై జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు. తిరిగి సాయంత్రం ఆయన హెలికాప్టర్లో ఉండవల్లికి వెళ్ళనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, అధికారులతో పలు మార్లు సమావేశాలు నిర్వహించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా ఎస్పీ దామోదర్ బందోబస్తు చర్యలను క్షుణ్ణంగా పరిశీలించి, పోలీసుల్ని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి లు అన్ని విభాగాలను ప్రత్యేకంగా పరిశీలించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు కృషి చేశారు.

# మార్కాపురంలో సీఎం పర్యటన ఇలా ...!




అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 07) :

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు మార్కాపురం పర్యటించనున్నారు. ఆయన పర్యటన షెడ్యూల్ ఇలా ఉంది.. ఆయన ఉదయం 10 గం.లకు ఉండవల్లి నుంచి హెలికాప్టర్ లో బయలుదేరుతారు.

10:45: తర్లుపాడు రోడ్డులోని హెలిప్యాడ్ కు చేరుకుంటారు.

10:45 – 10:55: ప్రజాప్రతినిధులు, ఇతరుల నుంచి వినతులు స్వీకరిస్తారు.

10:55 – 11:15: ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో సమీక్ష.

11:15: సభా వేదికకు పయనం.

11:22: సభా వేదికకు చేరుకుంటారు.

12:20: స్టాల్స్ సందర్శన, రుణాల పంపిణీ, పథకాల ప్రారంభోత్సవం.

1 – 2:30: మహిళలతో ముఖాముఖి.

2:35 – 4:05: పార్టీ కార్యకర్తలతో సమావేశం.

4:05 – 4:30: జిల్లా అధికారులతో సమావేశం, అనంతరం తిరుగు పయనమవుతారు.

# రాజకీయాలకు అతీతంగా సీఎం చంద్రబాబు ను నిలదీయండి

## - మూడు జిల్లాల వర ప్రదాయినికి అరకొర కేటాయింపులా?
## - వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆగ్రహం



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (మార్చి 07): మూడు జిల్లాలకు వరప్రదాయినిగా నిలుస్తున్న వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా కూటమిప్రభుత్వం కుట్ర చేస్తోందని యర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీకేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేవలం రూ.4 వేల కోట్లు ఖర్చు చేస్తే పూర్తయ్యే వెలిగొండ ప్రాజెక్టుకు కూటమి ప్రభుత్వం ఈ ఏడాదికేవలం రూ.359 కోట్లు మాత్రమే కేటాయించడం దుర్మార్గం కాదా? అని ప్రశ్నించారు. ఏకంగా 53 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం గల ప్రాజెక్ట్‌పైప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమని ధ్వజమెత్తారు.

### నాడు చిత్తశుద్ధితో పనులు:

ప్రకాశం జిల్లాలోని ఎర్రగొండపాలెం ప్రాంతంలో నెలకొన్న నీటి ఎద్దడి, కరవు పరిస్థితులను ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలే గుర్తించాయి. ఈ కరవు పరిస్థితులను మార్చేందుకు నిర్దేశించిన వెలిగొండ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడంలో వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించింది. ఈ ప్రాజెక్ట్ పనులు శరవేగంతో చేయడం వల్ల శ్రీశైలం నుంచి నీటిని తీసుకురావడానికి నిర్మించిన రెండు టన్నెల్స్ పనులు పూర్తయ్యాయి. దానిలో ని మట్టిని మాత్రం తొలగించాల్సి ఉంటుంది. అలాగే స్టోరేజీ చేసే కొండల మధ్య ఉన్న గ్యాప్‌లను పూడ్చడం జరిగింది. పునరావాసానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. గతంలో పునరాసానికి రూ. 1.80 లక్షలు ప్రకటిస్తే, జగన్‌గారు వచ్చిన తరువాత రూ. 12.5 లక్షలు ప్రకటించారు. ఈ ఏడాది జనవరి వరకు ఎవరికైతే 18 ఏళ్ళు నిండి ఉంటాయో వారికి పరిహారం ఇచ్చి, ముంపు ప్రాంతాల నుంచి తరలించాల్సి ఉంది. ఇదే జరిగితే 53 టీఎంసీల సామర్థ్యం ఉన్న ఈ ప్రాజెక్ట్‌కు పూర్తిస్థాయిలో నీరందుతుంది. శ్రీశైలంలో 45 రోజుల పాటు వచ్చే నీటిని ఇక్కడికి తీసుకువచ్చి, కరవును దాదాపు రూపుమాపవచ్చు.

### పాదయాత్ర. ప్రభుత్వాన్ని నిలదీస్తాం:

వెలిగొండ ప్రాజెక్ట్‌లో గత బడ్జెట్‌లో అరకొర నిధులను మాత్రమే కేటాయించారు. ఈ నిధుల కేటాయింపుతోనే అసలు వెలిగొండను పూర్తి చేసే ఉద్దేశం కూటమి ప్రభుత్వానికి లేదని అర్థమవుతోంది. కూటమి ప్రభుత్వం చేస్తున్న కుటిల ప్రయత్నాలను తిప్పికొడతాం.

వెలిగొండ ప్రాజెక్ట్‌కు నిధులు సాధించేందుకు మేం చేపట్టే పాదయాత్రలో అన్ని వర్గాలప్రజలు భాగస్వాములు అవుతారు. ప్రకాశం జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు కూడా రాజకీయాలను పక్కకుపెట్టి ఈ ప్రాజెక్ట్ సాధనకు ముందుకు రావాలి. తప్పుడు రాజకీయాలు చేస్తున్న నేతలను నిలదీయాలి. వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వ వైఖరిపై ఇప్పటికే ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తున్నాయి. వెలిగొండ ప్రాజెక్ట్ ప్రాముఖ్యత ఈ ప్రాంత ప్రజలకు తెలుసు కాబట్టి, తనను నిలదీస్తారనే భయంతోనే చంద్రబాబు తన పర్యటనను ప్రాజెక్ట్ వద్ద కాకుండా దూరంగా పెట్టుకుంటున్నారు. తన కుమారుడు నారా లోకేష్ కోసం ఆయన నియోజకవర్గంలో వందల కోట్లు కేటాయించుకుంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే.. 'ఆస్తులు అమరావతికి.. పస్తులు ప్రకాశానికి' అన్నట్లుగా వీరి వ్యవహారం ఉందని విమర్శించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


మహిళలను మహారాణులుగా చేయడమే
లక్ష్యంగా, డ్వాక్రా సంఘాలు సృష్టించిన రాజకీయ దురంధరుడు
నేడు మహిళా దినోత్సవంలో
పాల్గొనేందుకు మార్కాపురం విచ్చేయుచున్న
విజనరీ లీడర్
జనం మెచ్చిన ముఖ్యమంత్రి
గౌ॥శ్రీ చంద్రబాబు నాయుడు గారికి
మా డైనమిక్ లీడర్, మార్కాపురం ఎమ్మెల్యే
శ్రీ కందుల నారాయణ రెడ్డి గారికి
శుభాకాంక్షలు
శ్రీ కందుల రామిరెడ్డి గారు
శ్రీ డి.వి.కృష్ణారెడ్డి
శ్రీ మాలపాటి వెంకటరెడ్డి
శ్రీ గుంటక సుబ్బారెడ్డి
శ్రీ వక్కలగడ్డ మల్లికార్జున్


హేమ సాయి మారుతి
ప్రొ॥ చల్లా సుబ్బారెడ్డి
9010824300
టెంట్ లైటింగ్ & మైక్ సప్లయర్స్
మా వద్ద మీ వివాహాది శుభకార్యములకు, ఫంక్షన్‌లకు, టెంట్ హౌస్ సామాన్లు, టేబుల్స్, కుర్చీలు, లైటింగ్ మరియు జనరేటర్ వంటి సామాన్లు సప్లయ్ చేయబడును
CHALLA
DJ SOUND SYSTEM


ప్రియతమ పేదల ముఖ్యమంత్రి
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
స్వాగతం ... సుస్వాగతం
గోగిరెడ్డి సుబ్బారెడ్డి
నికరంపల్లి గ్రామం, డీలర్ - మార్కాపురం


అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో
పాల్గొనేందుకు మార్కాపురం విచ్చేయుచున్న
డ్వాక్రా సంఘాల సృష్టికర్త, సాంకేతిక విప్లవకారులు
ప్రియతమ పేదల ముఖ్యమంత్రి
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
స్వాగతం
సుస్వాగతం
శ్రీ వక్కలగడ్డ మల్లికార్జున్
టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి
శ్రీ యక్కలి కాశీవిశ్వనాథం
చైర్మన్:
శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవస్థానం


విజనరీ లీడర్ ...
డైనమిక్ సి.యం.
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
స్వాగతం - సుస్వాగతం
నాగెళ్ళ ఫర్నీచర్స్
కాలేజి రోడ్, మార్కాపురం
నాగెళ్ళ వెంకటేశ్వర్లు


డ్వాక్రా సంఘాల సృష్టికర్త ....
మహిళా అభ్యున్నతికి
నిరంతరం కృషిచేస్తున్న
విజనరీ లీడర్ ...
డైనమిక్ సి.యం.
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
మరియు రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యే లకు
స్వాగతం - సుస్వాగతం
శ్రీ కందుల నారాయణ రెడ్డి
శాసనసభ్యులు
మార్కాపురం నియోజకవర్గం
దూదేకుల
నాగుర్ మీరావలి
మాజీ మునిసిపల్ చైర్మన్,
మార్కాపురం.
దూదేకుల
కరిముల్లా
18 వ వార్డు కౌన్సిలర్,
మార్కాపురం.

## సీఎం రాకతో బాగుపడిన తారు రోడ్డు



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 07) : మార్కాపురం నుండి తర్లుపాడు వెళ్లే రహదారి అత్యంత ప్రధానమైనది. సీసీ రోడ్డు ముగిశాక తర్లుపాడు వరకు తారు రోడ్డు ఉంది. అయితే రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారిపోవడంతో ఈ ప్రాంతంలో ఉండే సాయి బాలాజీ, కమల, వికాస్ స్కూల్ విద్యార్థులు,స్కూల్ బస్సులు నానా అగచాట్లు పడుతున్నాయి. ఎన్నిసార్లు అధికారులకు చెప్పుకున్న ఈ రోడ్డు బాగు పరిచింది లేదు అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హోదాలో మార్కాపురం వస్తున్న సందర్భంగా సిసి రోడ్డు మొదలుకొని కొండేపల్లి పోయే రోడ్డు వరకు దాదాపు కిలోమీటర్ మేరా రోడ్డు ను సుందరంగా తీర్చిదిద్దారు. కనీసం పెద్ద పెద్ద గుంతలన్నీ మాయం అయిపోయాయి అనుకుంటూ వాహన చోదకులు సంబరపడిపోతున్నారు.

# సీఎం నోట జిల్లా మాట వస్తుందా..?




### - జనాల ఎదురు చూపులు
### - కందుల కు ఇది పరీక్ష



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటు చేయాలనే సంకల్పం ఇక్కడి ప్రజానీకానికి బలీయంగా ఉంది. గత ప్రభుత్వంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసే క్రమంలో మార్కాపురం కేంద్రంగా జిల్లా వస్తుందని అందరూ ఆశించారు.అయితే అది ఆచరణ సాధ్యం కాలేదు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, నేతృత్వంలో జిల్లా కోసం రోజుల తరబడి ఉద్యమాలు సాగాయి. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, దరిశి, ఎర్రగొండపాలెం ఈఐదు నియోజకవర్గాలతో మార్కాపురం కేంద్రంగా జిల్లా రావాలని ప్రజల ఆకాంక్ష. ఇక నల్లమల ప్రాంతంలోని శ్రీశైలం కూడా కలుపుకొని మార్కాపురం కేంద్రంగా నల్లమల శ్రీశైలం జిల్లా ఏర్పాటు చేయాలని మరికొందరి ఆలోచన. ఎన్నికలకు ముందు నారా చంద్రబాబు నాయుడు, పొదిలి సభలో మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే మార్కాపురం కేంద్రంగా జిల్లా ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి మార్కాపురం వస్తున్నందున జిల్లాపై ఆయన ప్రకటన చేస్తారని అందరూ భావిస్తున్నారు మరి చంద్రబాబు మదిలో ఏముందో చూడాలి!.

# ప్రారంభానికి నోచుకోని సచివాలయాలు

### - మధ్యలోనే నిలిచిన సచివాలయ భవన నిర్మాణ పనులు
### - ప్రోటోకాల్ లో పేరు కోసమే నామ మాత్ర ప్రారంభం




చిల్లపోదలను తలపిస్తున్న తాడివారిపల్లి రైతు భరోసా కేంద్రం




మిర్జెపేట సచివాలయం



మధ్యలోనే నిలిచిన తాడివారిపల్లి సచివాలయ నిర్మాణ పనులు



చిల్ల చెట్ల ను తలపిస్తున్న తుమ్మలచెరువు సచివాలయం




తర్లుపాడు సచివాలయం

అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 07):

గత ప్రభుత్వములో 40 లక్షలు వెచ్చించి మండలంలో గ్రామ సచివాలయ నిర్మాణాలు చేపట్టారు. అందులో భాగంగా తర్లుపాడు మండలంలోని చెన్నారెడ్డి పల్లి, సీతానాగుల వరం, కలుజువ్వలపాడు గ్రామం లో సచివాలయం నిర్మాణం పూర్తి చేసుకొని సచివాలయ సిబ్బంది, సచివాలయం లో విధులు నిర్వహిస్తున్నారుకానీ మీర్జాపేట, తర్లుపాడు,కేతగుడిపి, తుమ్మలచెరువు గ్రామాలలో నిర్మాణాలు పూర్తి అయి కొన్ని పనులు ఆగిపోయి ప్రారంభానికి నోచుకోకుండా అలంకార ప్రాయంగ కనపడుతు దర్శనమిస్తున్నాయి. తాడివారిపల్లి లో సచివాలయం, రైతు భరోసా కేంద్రం స్లాబ్ తో నిర్మాణ పనులు ఆగిపోయి మొండిగా దర్శన మిస్తున్నాయి. పోతలపాడు, గానుగపెంట సచివాలయాలు బేస్ మట్టం తోనే పనులు ఆగిపోయాయి. నాగేళ్లముడుపు సచివాలయం మాత్రం మందుబాబులకు, పేకాట రాయుళ్లకు అడ్డాగా అసాంఘీక కార్యకలాపాలకు నిలయం గా మారి దర్శన మిస్తుంది. తర్లుపాడు,మీర్జాపేట సచివాలయం అప్పటి ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం అయినప్పటికీ ఆనాటి నుండి నేటికీ ఉద్యోగులు అ సచివాలయం లో వెళ్లిన దాఖలాలు లేవు. తర్లుపాడు రజక వీధిలో పాఠశాల లోనే 10 మంది సిబ్బందికి,ప్రజలు కార్యాలయం లో ఉండాలన్న సరిపోలేని పరిస్థితి నెలకొంది. మీర్జాపేట, తుమ్మలచెరువు, తాడివారిపల్లి, కేతగుడిపి, గానుగపెంట పోతలపాడు సచివాలయాల పరిస్థితి కూడా చాలీ చాలక ఇరుకు గా నెలకొన్న పరిస్థితి. కేతగుడిపి,తుమ్మలచెరువు సచివాలయాల పరిస్థితి కూడా అలానే ఉంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి తర్లుపాడు, కేతగుడిపి, తుమ్మలచెరువు, మిర్జాపేట సచివాలయ నిర్మాణ పనులు దాదాపు పూర్తి అయ్యాయి కొన్ని చిన్న చిన్న పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుని ప్రారంభం చేసి సచివాలయ ఉద్యోగులు విధులు నిర్వహించేల చెయ్యాలని తర్లుపాడుమండల ప్రజలు కోరుతున్నారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth

08 శనివారం , మార్చి 2025

# జిల్లా ఇచ్చేది..ప్రాజెక్టు పూర్తి చేసేది మా నాయకుడే...!



## - టిడిపి మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి

అగ్ని న్యూస్, పెద్దారవీడు(మార్చి 07): వెలిగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేసింది మా నాయకులు చంద్రబాబు నాయుడే అని.. పూర్తి చేసేది కూడా చంద్రబాబు నాయుడే అని మండల టీడీపీ అధ్యక్షుడు మెట్టు శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.అలాగే ఈ ప్రాంత ప్రజలు ఆశిస్తున్న మార్కాపురం జిల్లా టిడిపి తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. మార్కాపురం కేంద్రం గా మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, దర్శి, ఎర్రగొండపాలెం నియోజకవర్గాలతో జిల్లా చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు అని మెట్టు శ్రీనివాసరెడ్డి తెలిపారు. వైసీపీ నాయకులు ఎన్నికలకు మందు అధికారం చేపట్టిన ఆరునెలల్లో వెలిగొండప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పారని, మూడేళ్లయినా అతీగతి లేదన్నారు. వెలిగొండప్రాజెక్టుకు చంద్రబాబునాయుడే శంకుస్థాపన చేశారని, టీడీపీ అధికారం చేపట్టగానే వెలిగొండ ప్రాజెక్టునుఆయనే పూర్తి చేసి ప్రారంభిస్తారన్నారు నేడు మా నాయకుడు కచ్చితంగా మార్కాపురం జిల్లా , వెలుగొండ ప్రాజెక్టు పూర్తిచేసే విషయంపై స్పష్టమైన సంకేతాలు తెలియజేస్తారని అప్పుడు వైసిపి నాయకులు నోరెళ్ళ పెట్టే టైం దగ్గర పడిందని మెట్టు శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు

# మోడీ చరిష్మా తోనే



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు

**- బీజేపీ నాయకులు శ్రీనివాస్**

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 07) : చదువుకున్న యువత, సమాజాన్ని నిర్దేశిస్తున్న ఉపాధ్యాయులు, దేశ ప్రధాని మోడీ, రాష్ట్రం లో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి తెలంగాణ లో బిజెపి అభ్యర్థులను, ఆంధ్రప్రదేశ్ లో ఎన్ డి ఏ అభ్యర్థులను గెలిపించడం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల శ్రీనివాసులు తెలిపారు. తెలంగాణ బీజేపీ నుంచి గెలిచిన అంజిరెడ్డికి, కొమరయ్యకి అలాగే ఆంధ్రప్రదేశ్ కూటమి నుంచి గెలిచిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు, రాజశేఖర్ కు, శ్రీనివాస నాయుడు లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం కల కాదుగా..!

**మొదటి పేజి తరువాయి**

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ నల్లమల రిజర్వాయర్... ప్రకాశం జిల్లా వరప్రధాయిని. 1996 వ సంవత్సరంలో మార్చి 5 వ తేదీ న అప్పటి ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు శంఖుస్థాపన చేశారు.ప్రాజెక్టు నిర్మాణ కాల పరిమితి 5 ఏళ్లు గా లక్ష్యం నిర్దేశించారు. అంటే 2001 నాటికి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావాలి. 29 సంవత్సరాలు అయినా ఇంకా కొనసాగుతూనే ఉంది. నీటి నిల్వ గరిష్ఠ సామర్థ్యం 60 టిఎంసీలు,మొత్తం నీటి నిల్వ:53.85 టిఎంసీలు గా,లైవ్ స్టోరేజ్ 43.5 టిఎంసీ లు గా జల వనరుల శాఖ లెక్కలు కట్టింది.పంటల సాగుకు 38.57 టిఎంసీలు,తాగు నీటికీ 1.57 టిఎంసీలు వినియోగించాలని నిర్ధారించారు. ప్రాజెక్టు కింద సాగు విస్తీర్ణం 4,47,300 ఎకరాలు.లబ్ధి పొందే జిల్లాలు...మండలాలు..

**1.ప్రకాశం జిల్లా..మండలాలు:**

1.పెద్ద దోర్నాల, 2.పెద్దారవీడు, 3.యర్రగొండపాలెం, 4.త్రిపురాంతకం, 5.పుల్లలచెరువు, 6.కురిచేడు,7.దొనకొండ, 8.మర్రిపూడి, 9.పొదిలి,10.కొనకనమిట్ల, 11.తర్లుపాడు, 12.మార్కాపురం, 13.గిద్దలూరు,14.రాచర్ల, 15.కొమరోలు,16.బేస్తవారిపేట, 17.కంభం, 18.అర్ధవీడు,19.కనిగిరి, 20.హనుమంతునిపాడు, 21.పామూరు, 22 వెలిగండ్ల, 23.చంద్రశేఖరపురం జిల్లా లో మొత్తం ఆయకట్టు 3,24,600 ఎకరాలు.

**2.శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా మండలాలు:**

1.ఉదయగిరి, 2. వరికుంటపాడు, 3.దుత్తలూరు, 4.మర్రిపాడు, 5.సీతారామపురం. మొత్తం ఆయకట్టు 77,500 ఎకరాలు.

**3.వైఎస్సార్ కడప జిల్లా**

మండలాలు:1.పోరుమామిళ్ల, 2.కలశపాడు.

మొత్తం ఆయకట్టు- 27,200 ఎకరాలు.

మూడు జిల్లాల్లో లక్షల ఎకరాలకు సాగునీరు,కోట్ల మంది ప్రజల కు తాగే నీరు ఇచ్చే వెలుగొండ ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి..సరిగ్గా ఈ నెల 5 వ తేదీ నాటికి ప్రాజెక్టు పుట్టి 29 ఏళ్లు నిండినవి. అన్నదాతలు కలలు మాత్రం పండలేదు. ఎండిన, ఎండుతున్న భూములు మాత్రం కృష్ణమ్మ నీటితో ఇంతవరకు తడవనే లేదు. తాగునీటి కొరతతో లక్షల గొంతుల దాహం తీరనే లేదు. మొత్తానికి ప్రాజెక్టు సదాశయం మాత్రం ఆవిరైపోయింది. కన్నీరే మిగిలింది.

కోల్పోయిన నష్టం వేల కోట్లల్లో...!

మొత్తం ఆయకట్టు: 4,47,300ఎకరాలు. ఏడాదికి సగటున ఎకరం భూమిపై రూ.50వేల నికర ఆదాయం ఖర్చులు పోగా లభించేది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కానందున ఆ పరిస్థితి ఇప్పుడు లేదు. అందువలన ఒక ఎకరానికి, ఒక ఏడాదికి ఈ నష్టం సంభవించింది. అదే మొత్తం ఆయకట్టు 4,47,300 ఎకరాలపైకి లెక్కిస్తే... ఆ నష్టం మొత్తం రూ. 2,236,50,00,000. ( రెండువేల రెండు వందల ముప్పై ఆరువేల కోట్ల యాభై లక్షలరూపాయలన్న మాట.) కాలపరిమితి సమయా(5ఏళ్ల)న్ని మినహాయించి మిగిలిన 24 ఏళ్లకు ఈ నష్టాన్ని గుణిస్తే- ?44,730,0000,000. అంటే నలభై నాలుగు వేల ఏడొందల ముప్పై కోట్లన్న (అంచనా)మాట.

మన రాష్ట్రం తాజా బడ్జెట్ మొత్తంలో ఎనిమిదో వంతు అన్నమాట.

## నేనే శంకుస్థాపన చేశా..నేనే పూర్తి చేస్తా..!



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎన్నికల ముందు ఎన్నికల ప్రచారంలో వెలుగొండ ప్రాజెక్టు ను 1996 లో నేనే శంకుస్థాపన చేశాను. ఈ ఎన్నికల్లో గెలిపిస్తే ముఖ్యమంత్రి అయి నేనే ప్రాజెక్టు ను పూర్తి చేస్తా అని ప్రకటించారు. అనుకున్న విధంగా నే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రాజెక్టు పూర్తి చేస్తారని జనం భావిస్తున్నారు. నిధులు కేటాయించి, ప్రత్యేక దృష్టి సారిస్తే ప్రాజెక్టు వచ్చే రెండు సంవత్సరాల లో పూర్తి కావడం ఖాయం. మరి చంద్రబాబు నాయుడు

మాట మీద నిలబడతారో..

మిగిలిన ముఖ్యమంత్రుల్లా కాలం వెల్లదీస్తారో వేచి చూడాల్సిందే..!




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)